# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.30.07-2018.**

## <u>మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.183/2007 సెక్షన్ 366-ఎ, 379, 342, 509 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, భావాజీపేటకు చెందిన కాళిదాసు ఓంకార్ విజయ కృష్ణా అలియాస్ విజయ్(34)కు ది.30.07.2018న మహిళా సెసన్స్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు సవత్సరం జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, వీరమాచినేని వారి వీదిలో నివాసం ఉంటున్న మైనరు బాలిక కానూరు, సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఈ మైనర్ బాలిక చుట్టుగుంట చైతన్య కళాశాలలో ఇంటర్ చదువుతున్న సమయంలో తన తోటి విధ్యార్థి అయిన రాజ్ కుమార్ తనను ప్రేమిస్తున్నాను అని ఆమె వెంటపడి వేదించేవాడు. ఆ బాలిక ఫోన్‌కు ఫోన్ చేసి వేదిస్తుండగా, ఒక రోజు కాలేజీకి తనకు ఉన్నటువంటి స్కూటీ పెప్ట్‌పై వెళ్ళుతున్న సమయంలో తన తోటి విధ్యార్థులు అయిన అనీల్, రోహన్, దుర్గారావు, బసవి, మహేష్ అను వారు ఆ బాలికను ఆపి నీవు రాజ్ కుమార్‌ను ప్రేమిస్తున్నావా అని ప్రశ్నించగా ఆ బాలిక నేను ప్రేమించడం లేదు అని చెప్పడం జరిగింది. అంత వారందరు ఆమెను నీవు రజ్ కుమార్‌ను ప్రేమించక పోతే నిన్ను రాజ్ కుమార్ భారి నుండి మా స్నేహితుడైన విజయకృష్ణ కాపాడతాడు, నిన్ను విజయకృష్ణ రెండు సంవత్సరాల నుండి ఘాడంగా ప్రేమిస్తున్నాడు అని ఆ బాలికకు చెప్పారు. అంతట అనీల్ అను విధ్యార్థి విజయకృష్ణను తీసుకుని వచ్చి ఆ మైనర్ బాలికకు పరిచయం చేశారు. ఆ తరువాత విజయ్ కృష్ణ ఆ బాలికకు ఫోన్ చేసి రాజ్ కుమార్ నీజోలికి రాకుండా అతడిని కొట్టాము నీజోలికి రాకుండా వార్నింగ్ కూడా ఇచ్చాము అతను నీజోలికి రాడు అని చెప్పడం జరిగింది. దానిని అలుసుగా తీసుకుని ప్రతి రోజు మైనర్ బాలికకు ఫోన్ చేసి తనను రెండు సంవత్సరాల నుండి ప్రేమిస్తున్నానని ఆ బాలికను వేదించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో ది.23.10.2007వ తేది మైనర్ బాలిక ఉదయం కానూరు సిద్ధార్థ కళాశాలకు వెళ్ళగా విజయ్ కృష్ణ తన స్నేహితుడు లవకుమర్‌తో కలసి బైకుపై వచ్చి కాలేజ్ గేటుదగ్గర నిలుచుని ఉన్న మైనర్ బాలికను విజయ్ కృష్ణ బలవంతంగా అతని బైకుపై అమెను ఎక్కించుకుని అశోక్ నగర్‌లో ఒక రూములో ఆ బాలికను బందించి ఆమె చెతికి ఉన్నటువంటి బ్రాస్‌లైటును బలవంతంగా లాక్కొని నీవు అల్లరి చేశావంటే నీ తల్లి దండ్రులను అంతం చేస్తాను అని బెదిరించాడు, అక్కడ నుండి వెళ్ళి ఆమె చేతి నుండి తీసుకున్న బ్రాస్‌లైట్‌ను రూ.5,000కు అమ్మి ఆ నగదుతో అమెను తీసుకుని వెళ్ళుతూ ఆమెతో క్వాయన్ బాక్సు నుండి తన తండ్రికి ఫోన్ చేయించి తను హైదరాబాద్ విజయ్ దగ్గరకు వెళ్ళుతున్నానని బలవంతంగా ఫోన్‌లో చెప్పించడం జరిగింది. విజయ్ కృష్ణ తన బైకుపై మొదట అన్నవరం, తరువాత విశాఖపట్నం తీసుకుని వెళ్ళి ఒక రూమును అద్దెకు తీసుకుని ఆ మైనర్ బాలికను ఆ రూములో బందించడం జరిగింది. ఈ క్రమంలో తన తండ్రి అయిన విజయభాస్కర రావు గారు తన కూతురిని విజయ కృష్ణ అను అతను కిడ్నాప్ చేసి నట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ కె.ఉమామహేశ్వర రావు గారు కేసు నమోదు చేయగా ఇన్‌స్పెక్టర్ శ్రీ యమ్.సత్యన్నారాయణ గారు దర్యాప్తు చేయడంజరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, భావాజీపేటకు చెందిన కాళిదాసు ఓంకార్ విజయ కృష్ణా అలియాస్ విజయ్(34)పై కేసు నిరూపించ బడటంతో, మహిళా సెషన్స్ కోర్టు శ్రీమతి బబిత గారు, ఈ రోజు అనగా ది.30.07.2018న నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 18 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---